క్లుప్తంగా

ఉపాధి పనుల్లో నాణ్యత పాటించాలి

చండూరు : ఉపాధి హామీ పనుల్లో అక్రమాలు జరగడానికి వీల్లేదని, పనుల్లో నాణ్యత బాధ్యత సంబంధిత అధికారులదేనని ఎంపీడీఓ యాదగిరి అన్నారు. సోమవారం మండలంలోని అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఉపాధిహామీ సిబ్బందితో గ్రామాల వారీగా సమీక్ష నిర్వహించారు. ఎంపీఓ మాధవరెడ్డి, సూపరింటెండెంట్ నర్సింహ, ఏపీఓ శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

గుత్తా నర్సింహారెడ్డికి నివాళి


నివాళులర్పిస్తున్న రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా, వేం నరేందర్‌రెడ్డి

చిట్యాల: మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల మాజీ అధ్యక్షుడు గుత్తా వెంకట్రాంరెడ్డి పెద్దనాన్న నర్సింహారెడ్డి(90) అనారోగ్యంతో ఆదివారం మృతి చెందాడు. సోమవారం నర్సింహారెడ్డి మృతదేహాన్ని రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, సీఎం సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సందర్శించి నివాళులర్పించారు. కార్యక్రమంలో మదర్ డెయిరీ మాజీ చైర్మన్ గుత్తా జితేందర్ రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ కోనేటి యాదగిరి, గుత్తా యువసేన అధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు చెరుకు సైదులు, మాజీ ఎంపీటీసీ పోలగోని స్వామి, పల్లపు బుద్ధుడు, పట్ల జనార్దన్, జనపాల శ్రీను, కురుపాటి లింగయ్య, పాకాల దినేష్, మర్రి రమేష్, మేడబోయిన శ్రీను పాల్గొన్నారు.

దిష్టిబొమ్మ దహనం

చిట్యాల: నల్లగొండలో వినాయకుడి నిమజ్జన వేడుకల్లో బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డితోపాటు హిందువుల మనోభావాలు దెబ్బతినేలా వ్యవహరించారని ఆరోపిస్తూ ఉరుమడ్ల గ్రామంలో సోమవారం బీజేపీ నాయకులు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు పీక వెంకన్న, ఉపాధ్యక్షుడు ఉయ్యాల లింగస్వామి, మండల కార్యదర్శి ఆకుల వెంకన్న, అశోక్‌గౌడ్, గడిగల కోటేష్, ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు కోరబోయిన లింగస్వామి, వెంకన్న పాల్గొన్నారు.

ఫుడ్ ఫెస్టివల్ ప్రారంభం

నల్లగొండ టూటౌన్: వంద రోజుల ప్రణాళికలో భాగంగా నల్లగొండ మున్సిపాలిటీ మెప్మా ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలోని అన్నపూర్ణ క్యాంటిన్ వద్ద స్ట్రీట్ ఫుడ్ ఫెస్టివల్‌ను మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్ ప్రారంభించారు. మెప్మా పీడీ జి.శ్రీనివాస్, సిబ్బంది శివాజి, సిహెచ్.శ్రీనివాస్, నర్సింహ, అనిల్, జ్యోతి, రాజు పాల్గొన్నారు.

పీజీ ఎంట్రన్స్‌లో ఆరో ర్యాంక్


లోకేష్

నకిరేకల్ : పీజీ ఎంట్రన్స్ ఎకనామిక్స్ విభాగంలో నకిరేకల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థి యామగాని లోకేష్ రాష్ట్రస్థాయిలో ఆరో ర్యాంక్ సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బెల్లి యాదయ్య సోమవారం తెలిపారు. లోకేష్‌ది శాలిగౌరారం మండలం పెర్కకొండారం గ్రామం. అధ్యాపకురాలు హరిత సూచనలతో లోకేష్ ఎకనామిక్స్‌లో ప్రత్యేక శిక్షణ తీసుకున్నాడని ప్రిన్సిపాల్ తెలిపారు. లోకేష్‌ను, అధ్యాపకురాలు హరితను ప్రిన్సిపాల్, తోటి అధ్యాపకులు అభినందించారు.

ప్రజాస్వామిక విప్లవంతోనే సమస్యలు పరిష్కారం

నకిరేకల్ : నూతన ప్రజాస్వామిక విప్లవం ద్వారానే ప్రజల సమస్యలు పరిష్కారం అవుతాయని ఐఎఫ్‌టీయూ జాతీయ కన్వీనర్ షేక్ షావలి, తెలంగాణ రైతు కూలీ సంఘం రాష్ట్ర కార్యదర్శి నకిరేకంటి చిట్టిబాబు అన్నారు. సోమవారం నకిరేకల్‌లో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. ఆ పార్టీ నేత దుర్గం సైదయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రైతు కూలీ సంఘం జిల్లా కన్వీనర్ దుర్గం రమేష్, నాయకులు దుబ్బ మధు, కొమ్ము ప్రదీప్, పి.రాజ, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పునీత రాయప్ప చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు


కొవ్వొత్తులు వెలిగిస్తున్న ఎమ్మెల్యే వీరేశం

కేతేపల్లి: ఇనుపాముల గ్రామంలో గల పునీత రాయప్ప చర్చిలో సోమవారం మరియమాత జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక చర్చి విచారణ గురువు శాంతారెడ్డి ఆధ్వర్యంలో క్రైస్తవులు చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా బిషప్ థమస్‌కుమార్ క్రైస్తవులకు తన సందేశాన్నిచ్చారు. వేడుకల్లో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొని చర్చిలో ప్రార్థనలు చేశారు. సింగిల్‌విండో మాజీ చైర్మన్ బొజ్జ చినవెంకులు, మాజీ ఎంపీటీసీలు బొజ్జ సుందర్, దయాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని కలెక్టరేట్‌కు..


ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్

నల్లగొండ: రైతులు సాగు చేసిన పంటలు పూర్తయిన తర్వాతే నష్టపరిహారం చెల్లించి అద్దంకి జాతీయ రహదారి వెంట నిర్మిస్తున్న బైపాస్ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని 565 జాతీయ రహదారి బైపాస్ భూ నిర్వాసితుల పోరాట కమిటీ ఆధ్వర్యంలో బాధితులు సోమవారం గ్రీవెన్స్‌లో కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించారు. పానగల్ నుంచి ఎస్ఎల్‌బీసీ వరకు నిర్మించే బైపాస్ రోడ్డు నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులకు 35 శాతం మందికి నోటీసులు రాలేదని, డబ్బులు కూడా ఖాతాలో పడలేదన్నారు. కార్యక్రమంలో సయ్యద్ హాశం, దండంపల్లి సత్తయ్య, ఎండీ.సలీం, పల్‌రెడ్డి వెంకట్‌రెడ్డి, ఊట్కూరి వెంకటరెడ్డి, రాజేశ్వరి, వెంకటేశం, కృష్ణయ్య పాల్గొన్నారు.

పాత జీతం ఇప్పించాలి..

చెర్వుగట్టు గ్రామ పంచాయతీ వర్కర్లకు గతంలో రూ.15 వేల వేతనాలు చెల్లించేవారని, ప్రస్తుతం గ్రీన్ చానెల్ ద్వారా రూ.9500 చెల్లిస్తున్నారని, పాత వేతనాన్ని ఇవ్వాలంటూ వర్కర్లు సైదమ్మ, శ్రీనివాసులుతో పాటు పలువురు కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో పలువురు కార్మికుల ఉన్నారు.

'జీఓ 99 రోస్టర్ పాయింట్‌తో నష్టం'

నల్లగొండ టౌన్ : జీఓ 99 రోస్టర్ పాయింట్ వల్ల ఎస్సీ గ్రూప్ 3లోని మాల, దాని అనుబంధ 26 కులాలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని జాతీయ మాల మహానాడు స్టీరింగ్ కమిటీ సభ్యుడు గోలి సైదులు సోమవారం కలెక్టర్‌కు అందజేసిన వినతిపత్రంలో పేర్కొన్నారు. ఆయన వెంట చింతపల్లి లింగమయ్య, ఎన్నమల్ల అనిల్, రవీందర్, ఆనంద్‌కుమార్, దారా శంకర్, గండమల్ల శ్రీనివాస్, తెలగమల్ల మురళి ఉన్నారు.

నల్లగొండ టౌన్ : సమగ్ర కేంద్ర వ్యవసాయ కార్మిక సంక్షేమ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని కోరుతూ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ప్రతినిధులు సోమవారం కలెక్టర్ ఇలా త్రిపాఠికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు లొడంగి శ్రవణ్‌కుమార్ మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలకు రోజుకు రూ.700 ఇవ్వాలన్నారు. అర్హులైన వ్యవసాయ కార్మికులకు పెన్షన్ ఇవ్వాలని, పేదలకు భూ పట్టాలు ఇవ్వాలని కోరారు. వినతిపత్రం అందజేసినవారిలో పబ్బు వీరస్వామి, సుజాత, విజయ్, దోటి పాండరి, మహేందర్, రవీందర్ పాల్గొన్నారు.

మర్రిగూడ : మండల కేంద్రంలో ఉన్న పీహెచ్‌సీని శివన్నగూడెంలో ఏర్పాటు చేయాలని కోరుతూ మాజీ ఎంపీపీ అనంతరాజుగౌడ్ సోమవారం కలెక్టర్ ఇలా త్రిపాఠికి వినతిపత్రం అందజేశారు. ఆయన వెంట పలువురు గ్రామస్తులు ఉన్నారు.

భూ సేకరణ వేగవంతం చేయండి

- నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం


సమీక్ష నిర్వహిస్తున్న ఎమ్మెల్యే వీరేశం

నకిరేకల్ : నియోజకవర్గంలోని బ్రాహ్మణ వెల్లంల, ధర్మారెడ్డి, అయిటిపాముల లిఫ్ట్ ప్రాజెక్టులకు సంబంధించి కాల్వల భూ సేకరణ వేగవంతం చేయాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అధికారులకు సూచించారు. సోమవారం నకిరేకల్‌లోని తన క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గ వ్యాప్తంగా నీటి పారుదల శాఖపై సమీక్ష నిర్వహించారు. ఆయా మండలాల్లో మూసీ ప్రాజెక్టు, బ్రాహ్మణ వెల్లంల, తదితర ప్రాజెక్టుల పురోగతిపై చర్చించారు. నీటిపారుదల శాఖ పరిధిలో పెండింగ్, నిర్మాణంలో ఉన్న పనులను త్వరితగతిని పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో నీటి పారుదల శాఖ డీఈలు భూషణాచారి, సునీత, వాణి, కృష్ణారెడ్డి, పిచ్చయ్య, ఆయా మండలాల ఏఈలు పాండు నాయక్, రాజశేఖర్, మహేష్, శరత్, సంతోష్, నవీన్, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ కార్మిక చట్టం అమలు చేయాలి

నకిరేకల్, మునుగోడు: చండూరు, నాంపల్లి, నార్కట్‌పల్లి, గట్టుప్పల్ : ఉపాధిహామీ కూలీల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నకిరేకల్, మునుగోడు: చండూరు, నాంపల్లి, నార్కట్‌పల్లి, గట్టుప్పల్ మండల కేంద్రాల్లో తహసీల్దార్ కార్యాలయాల ఎదుట వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సోమవారం ధర్నా నిర్వహించారు. తహసీల్దార్లకు వినతిపత్రాలు అందజేశారు. వ్యవసాయ కార్మిక చట్టం అమలు చేయాలని, ఉపాధి హామీ కూలీలకు రూ.700 వరకు వేతనం పెంచాలని, 200 రోజులు పనిదినాలు కల్పించాలని కోరారు.

యూరియా సమస్య పరిష్కరించాలని రాస్తారోకో


రాస్తారోకో చేస్తున్న బీజేపీ నాయకులు

తిప్పర్తి : రాష్ట్రంలో యూరియా కొరత తీవ్రంగా ఉన్నా ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడంలేదని బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి విమర్శించారు. యూరియా కొరతను నిరసిస్తూ సోమవారం తిప్పర్తి మండల కేంద్రంలో గ్రోమోర్ ఎదురుగా రైతులతో కలిసి బీజేపీ నాయకులు రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా వర్షిత్‌రెడ్డి మాట్లాడుతూ రైతులకు అందాల్సిన యూరియా అధికార పార్టీ నాయకులు బ్లాక్ మార్కెట్‌కు తరలించి, రైతులకు యూరియా కొరత సృష్టిస్తున్నారని ఆరోపించారు. రైతులు యూరియా లేక రోజుల తరబడి ఎరువుల షాపుల ఎదుట క్యూలైన్‌లలో నిలబడి పడిగాపులు కాస్తున్నా కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడంలేదన్నారు. అదునుకు యూరియా అందించకుంటే పంట ఎదుగుదల ఆగిపోతుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని యూరియా కొరత లేకుండా చేయాలని, లేకుంటే రైతుల్లో తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకుడు గోలి మధుసూదన్‌రెడ్డి, వీరెల్లి చంద్రశేఖర్, బీజేపీ మండల నాయకులు, రైతులు పాల్గొన్నారు.

పోలీసులు భయభ్రాంతులకు గురిచేస్తున్నారు

- మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి


మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

నల్లగొండ టూటౌన్ : పోలీసులు కాంగ్రెస్ పార్టీకి కొమ్ముకాస్తూ బీఆర్ఎస్ నాయకులపై ఏకపక్షంగా కేసులు పెట్టి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తలపై నల్లగొండ సీఐ, ఎస్ఐ అక్రమ కేసులు పెట్టి కొడుతున్నారని ఆరోపిస్తూ సోమవారం నల్లగొండ డీఎస్పీ శివరాంరెడ్డిని కలిసి సమస్యను వివరించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ గణేశ్ నిమజ్జనం రోజు రాత్రి 12 గంటల సమయంలో బీఆర్ఎస్ కార్యకర్తలను పోలీస్‌స్టేషన్‌కు తీసుకువచ్చి టూటౌన్ సీఐ, ఎస్ఐ థర్డ్ డిగ్రీ ప్రయోగించారని ఆరోపించారు. పోలీసులు ఏకపక్ష వ్యవహార శైలి మార్చుకోకుంటే ప్రజల తిరుగుబాటును ఎదుర్కోవలసి ఉంటుందని హెచ్చరించారు. ఆయన వెంట మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు బోనగిరి దేవేందర్, కొండూరు సత్యనారాయణ, దేప వెంకట్‌రెడ్డి, కందుల లక్ష్మయ్య, బడుపుల శంకర్, గుండెబోయిన జంగయ్య, మామిడి పద్మ, కంచర్ల విజయ, రవిచంద్ర, అనిల్ తదితరులు ఉన్నారు.

విద్యుత్ వాడని ఇంటికి రూ.34,134 బిల్లు !

నల్లగొండ: విద్యుత్ అధికారుల వింతలతో ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. ఇంటికి విద్యుత్ వాడకున్నా అధికారులు రూ. 34,134 విద్యుత్ బిల్లు వేశారు. దీంతో అవాక్కయిన విద్యుత్ వినియోగదారుడు అధికారులను ప్రశ్నించడంతో తిరిగి రీడింగ్ తీయడంతో రూ.46 అదే విద్యుత్ కనెక్షన్‌కు బిల్లు వచ్చిందంటే విద్యుత్ అధికారుల లీలలు ఎలా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు. వివరాలు.. నల్లగొండలోని పానగల్ రోడ్డు శ్రీనగర్‌కాలనీలో సర్వీస్ నంబర్ 4010506924, కె.సతీష్ అనే విద్యుత్ వినియోగదారునికి ఆగస్టు నెలలో రూ.34,134 విద్యుత్ బిల్లు వచ్చింది. అతడు 3514 యూనిట్లు విద్యుత్ వినియోగించారు ఆ బిల్లు పంపారు. అవాక్కయిన ఆ వినియోగదారుడు తన ఇంట్లో రెండు పోర్షన్లు ఉంటే ఆ పోర్షన్ రెండు నెలల నుంచి ఖాళీగా ఉందని, దానికి సంబంధించి ప్రతినెలా వినియోగిస్తే రూ.150 నుంచి రూ.300 లోపు విద్యుత్ బిల్లు వచ్చేదని తెలిపారు. విద్యుత్ అధికారులను ప్రశ్నించడంతో అధికారుల ఆదేశాలతో సిబ్బంది పరుగున ఆ ఇంటికి వెళ్లి రీడింగ్ తీయడంతో 0 యూనిట్లుగా వచ్చింది. దీంతో మినిమం చార్జీ కింద రూ.46 బిల్లు వచ్చిందని బిల్లు ఇచ్చారు.

ఆత్మవిశ్వాసం నింపాలి

నల్లగొండ టూటౌన్ : విద్యార్థుల్లో భయం పోగొట్టి వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపి సమాజంలో మంచి పౌరులుగా నిలబెట్టాలని మహాత్మాగాంధీ యూనివర్సిటీ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ డా. కె.ప్రేమ్‌సాగర్ అన్నారు. సోమవారం యూనివర్సిటీలోని సైన్స్ కళాశాలలో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవంలో ఆయన మాట్లాడారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఉత్తమ టీచర్ అవార్డు పొందిన డా.దోమల రమేష్‌ను ఘనంగా సత్కరించారు. అదేవిధంగా పరీక్షల్లో ప్రతిభ కనబర్చడంతో పాటు అత్యధిక హాజరు శాతం కలిగిన 82 మంది విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సైన్స్ కళాశాల డీన్ ఆర్ఎస్ అన్నపూర్ణ, డా.రూప, డా.ప్రశాంతి, డా.మద్దిలేటి, డా.తిరుమల, డా.మాధురి, డా.సత్తిరెడ్డి, డా. ఆంజనేయులు, డా.అభిలాష, డా.కళ్యాణచక్రవర్తి, డా.మధుసూదన్‌రెడ్డి, డా.సుధాకర్, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

కనగల్: కనగల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి ఎంపీడీవో కే.సుమలత పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ టి సుధారాణి, అధ్యాపకులను సన్మానించారు. కార్యక్రమంలో అధ్యాపకులు కాంతయ్య, జలంధర్‌రెడ్డి, రూప, శైలజ, ప్రసన్న, సుమలత, సంజీవ్, సురేష్ పాల్గొన్నారు.

వేతనాలు చెల్లించాలని జీపీ కార్మికుల ధర్నా


చిట్యాల : ధర్నా చేస్తున్న జీపీ కార్మికులు

చిట్యాల: గ్రామ పంచాయతీ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న వేతనాలను చెల్లించాలని కోరుతూ సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు జిట్ట నగేష్ డిమాండ్ ఆధ్వర్యంలో చిట్యాల ఎంపీడీఓ కార్యాలయం ఎదుట సోమవారం జీపీ కార్మికులు ధర్నా చేశారు. అనంతరం ఎంపీడీఓ జయలక్ష్మికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో మంకాల బాలమ్మ, జంగయ్య, సత్తమ్మ, మల్లేశం, యాదయ్య పాల్గొన్నారు.

ఇంటి స్థలాలు ఇవ్వాలని..

చిన్నకాపర్తి గ్రామంలో పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని కోరుతూ చిట్యాల తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆ గ్రామ అఖిల పక్ష పార్టీల నాయకులు ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ కృష్ణనాయక్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్, సీపీఎం నాయకులు గంగాపురం భాస్కర్‌గౌడ్, పాకాల నర్సింహ, శిరస్సు ఇద్దయ్య, కోనేటి రాములు పాల్గొన్నారు.

భూములకు పట్టాలు ఇవ్వాలని..

పేదలు సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలు ఇవ్వాలని, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అమలు చేయాలని, ఇళ్లు లేని పేదలను ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరుతూ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో చిట్యాల తహసీల్దార్ కృష్ణనాయక్‌కు వినతి పత్రం అందజేశారు. వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి బొల్గూరి లింగయ్య, సీపీఐ మండల కార్యదర్శి అక్బర్, మండల సహాయ కార్యదర్శి జిల్లా సత్యం, నాయకులు దేశగాని బాలరాజు, రవి పాల్గొన్నారు.

దివ్యాంగుల, చేయూత పెన్షన్లు పెంచాలి


కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న పెన్షన్‌దారులు

నల్లగొండ టౌన్ : కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం దివ్యాంగులకు, రూ.6 వేలు, చేయూత పెన్షన్‌దారులకు రూ.4 వేలు ఇవ్వాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి నాయకులు పెరిక శ్రీనివాస్, ఇందిరాచౌదరి, అహ్మద్‌ఖాన్, వెంకటాచారి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్ ఎదుట వీహెచ్‌పీఎస్, ఎంఆర్‌పీఎస్, పెన్షన్‌దారుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో ఆయన మాట్లాడారు. అనంతరం అడిషనల్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో గోవింద్‌నరేష్, బకరం శ్రీనివాస్, రామయ్యచౌదరి, ఇరిగి శ్రీశైలం, గాదె రమేష్, మేడి శంకర్, గోపాల్, బొజ్జ చిన్న శ్రీను, పోలేని యాదయ్య, మాసారం వెంకన్న, కృష్ణ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలి


మునుగోడు: విద్యార్థులతో మాట్లాడుతున్న డీపీఓ వెంకయ్య

కట్టంగూర్ : హాస్టల్ విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ డీడీ శశికళ అన్నారు. సోమవారం కట్టంగూరు ఎస్సీ బాలుర వసతిగృహాన్ని ఆమె.. ఏఎస్‌డబ్ల్యూఓ స్వామితో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు రికార్డులను, పరిసరాలను పరిశీలించారు. విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం దుప్పట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ గుజ్జుల శంకర్‌రెడ్డి, సిబ్బంది వెంకట్‌రెడ్డి, నర్సింహ ఉన్నారు.

మెనూ పాటించాలి

మునుగోడు: హాస్టల్ విద్యార్థులకు ప్రతిరోజు మెనూ ప్రకారం విధిగా భోజనం అందించాలని జిల్లా పంచాయతీ అధికారి, మునుగోడు మండల ప్రత్యేక అధికారి వెంకయ్య సూచించారు. సోమవారం రాత్రి మునుగోడులోని బీసీ బాలుర హాస్టల్‌తోపాటు కస్తూరీబా హాస్టల్స్‌ను ఆయన నాకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వండి పెడుతున్న భోజన వివరాలతోపాటు ఇతర సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఎంపీడీఓ యుగేందర్ రెడ్డి, ఎంఈఓ మల్లేషం తదితరులు ఉన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం


గట్టుప్పల్ : ఉపాధ్యాయుడిని సన్మానిస్తున్న మాజీ జెడ్పీటీసీ కర్నాటి వెంకటేశం


చిట్యాల: వనిపాకలలో ఉపాధ్యాయుడు సైదులు, రవీందర్‌రెడ్డిని సత్కరిస్తున్న ఉపాధ్యాయులు


నకిరేకల్ : ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వేముల వీరేశం

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు

నార్కట్‌పల్లి : మండలంలోని అమ్మనబోలు హైస్కూల్‌లో 1989–1990 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులు సోమవారం అమ్మనబోలు గ్రామంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనాడు తమకు చదువు చెప్పిన ఉపాధ్యాయులను సన్మానించారు. బ్రహ్మానందగిరి, పిపి చౌదరి, వెంకట్‌రెడ్డి, కుమారస్వామి, నరసింహ, యాదగిరి, శంకర్‌రెడ్డి పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

మోదీ చిత్రపటానికి పాలాభిషేకం

మునుగోడు: జీఎస్టీ తగ్గించడంపై హర్షం వ్యక్తం చేస్తూ ప్రధాని మోదీ చిత్రపటానికి సోమవారం మునుగోడులో బీజేపీ మండల కమిటీ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు పెంబళ్ల జానయ్య, మాదగోని నరేందర్‌గౌడ్, అక్కెనపల్లి సతీష్, కర్నాటి లింగయ్య, పందుల యాదయ్య, నీరుడు రాజారాం పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ ఇన్‌చార్జ్‌గా శోభన్

కనగల్: ఎమ్మార్పీఎస్ కనగల్ మండల ఇన్‌చార్జ్ అధ్యక్షుడిగా రేగట్టె గ్రామానికి చెందిన శోభన్ నియమితులయ్యారు. కనగల్‌లో సోమవారం జరిగిన సమావేశంలో శోభన్‌కు ఉమ్మడి జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు ముదిగొండ వెంకటేశ్వర్లు నియామక పత్రం అందజేశారు. ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడిగా అన్నెపాక శంకర్‌ను ఎన్నుకున్నారు.

'అందుబాటులో అన్ని రకాల మందులు'

గట్టుప్పల్ : మండల కేంద్రంలోని పశు వైద్యశాలలో అన్ని రకాల మందులు అందుబాటులో ఉన్నాయని, రైతులు తమ పశువులకు ప్రైవేట్ వైద్యం కాకుండా ప్రభుత్వ ఆస్పత్రిలో ఉచితంగా వైద్యం చేయించాలని పశు వైద్యాధికారి భరత్ రెడ్డి అన్నారు. ఈ నెల 4న సాక్షి దినపత్రికలో మందులు లేవు.. వైద్యుడు రాడు అనే కథనానికి ఆయన స్పందించి సాక్షి తో మాట్లాడారు.

విద్యార్థులకు అభినందన

నల్లగొండ టౌన్: సీపీజీఈటీ ఫలితాల్లో ర్యాంకులు సాధించిన విద్యార్థులను ఎంవీఎస్ విజ్ఞాన కేంద్రం కన్వీనర్, ఫోరమ్ అధ్యక్షుడు డా. అక్కెనపల్లి మీనయ్య ఒక ప్రకటనలో అభినందించారు. మొదటి ర్యాంక్ పొందిన భువన లక్ష్మి, రెండో ర్యాంక్ పొందిన అజయ్, మూడో ర్యాంక్ మానస, ఆరో ర్యాంకు సాధించిన లోకేష్‌లను అభినందించారు.

10న క్రీడా పోటీలు

కనగల్: మండల స్థాయి క్రీడా పోటీలను ఈ నెల 10న కనగల్ హైస్కూల్లో నిర్వహిస్తున్నట్లు ఎంఈఓ వి.పద్మ తెలిపారు. 14 నుంచి 17 సంవత్సరాల లోపు విద్యార్థులకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీలను నిర్వహించి ప్రతిభ కనబరిచిన విద్యార్థులను జిల్లాస్థాయి క్రీడలకు ఎంపిక చేస్తామన్నారు.

ఆదర్శ పాఠశాల పరిశీలన

మర్రిగూడ : ఆదర్శ పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులు సోమవారం మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలను సందర్శించి మౌలిక వసతులతోపాటు కావాల్సిన అవసరాలను పరిశీలించారు. అనంతరం తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాసులుకు కల్పించాల్సిన వసతులను వివరించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు పాశం సురేందర్‌రెడ్డి, మేతరి యాదయ్య, కుంభం శ్రీనివాస్‌రెడ్డి, మాస చంద్రశేఖర్, నక్క శ్రీనివాస్‌యాదవ్, కొడాల అల్వాల్‌రెడ్డి, మేకల జగన్మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

రింగ్‌రోడ్డు వద్దు

మర్రిగూడ : మండలంలోని దామెరబీమనపల్లి గ్రామంలోని భూముల మీదుగా రీజనల్ రింగ్ రోడ్డు వద్దని గ్రామానికి చెందిన రైతులు సోమవారం హైదరాబాద్ హెచ్ఎండీఏ కార్యాలయం వద్ద రాస్తారోకో నిర్వహించి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా పోలీసులు రైతులను అరెస్ట్ చేసి పూచీకత్తుపై వదిలిపెట్టారు. కార్యక్రమంలో జిల్లా కిశోర్, కాస శంకర్, నారెడ్డి రఘుమారెడ్డి, జిల్లా కృష్ణ, వస్పరి లింగయ్య, శ్రీకాంత్, బాబు, నీలా నర్సింహ, నాగేష్, కాస వెంకటయ్య, లింగయ్య, సహదేవ్, నరేష్, అంజయ్య పాల్గొన్నారు.

కరపత్రం ఆవిష్కరణ

నాంపల్లి: మండల కేంద్రంలో సోమవారం తెలంగాణ అమరవీరుల ఆశయాల సాధన సమితి ఆధ్వర్యంలో తెలంగాణ బహుజన బతుకమ్మ కరపత్రాన్ని తెలంగాణ ఉద్యమకారుడు తెలగమల్ల లింగయ్య, తెలంగాణ అమరవీరుల ఆశయాల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు కోరే సాయిరాం ఆవిష్కరించారు. కార్యక్రమంలో కొలుకులపల్లి యాదయ్య, రెడ్డిమల్ల రాములు, గిరి స్వామి, జెట్టగోని శ్రీశైలం, కాశమల్ల జంగయ్య, వెంకటయ్య పాల్గొన్నారు.

యూరియా పంపిణీ

మర్రిగూడ : మర్రిగూడ మన గ్రోమోర్‌కు ఆదివారం 20మెట్రిక్ టన్నుల యూరియా, శివన్నగూడెం రైతు సేవా సహకార సంఘం ఆధ్వర్యంలోని లెంకలపల్లి గ్రామానికి 10 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులోకి వచ్చింది. రైతులు సోమవారం ఉదయం నుంచే యూరియా కోసం తమ పట్టాదారు పాస్‌పుస్తకం, ఆధార్‌కార్డు జీరాక్స్‌లతో బారులుదీరారు. రైతుకు రెండు బస్తాల చొప్పున పంపిణీ చేశారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎస్ఐ మునగాల కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో పోలీస్‌లు పర్యవేక్షించారు.

కాలేజీ ఏర్పాటు చేయాలి

చిట్యాల: పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కాలేజీ ఏర్పాటు చేయాలని కోరుతూ చిట్యాల మండల ఎస్ఎఫ్ఐ కార్యదర్శి అర్రూరి ప్రణీత్ సోమవారం చిట్యాల తహసీల్దార్ జి.కృష్ణనాయక్‌కు వినతి పత్రం అందజేశారు. ఆయన వెంట ఎస్ఎఫ్ఐ నాయకులు శశికుమార్, రాము, విష్ణువ్ ఉన్నారు.

డ్రగ్స్ నిర్మూలనలో విఫలం

నల్లగొండ టౌన్: గంజాయి, డ్రగ్స్ నిర్మూలనలో ప్రభుత్వం విఫలమైందని డీవైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లం మహేష్ అన్నారు. సోమవారం నల్లగొండలో జరిగిన డీవైఎఫ్ఐ పట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు.

క్రీడల్లో ప్రోత్సహించాలి

చండూరు : విద్యార్థులను ఆటల్లో ప్రోత్సహించాలని ఎంఈఓ సుధాకర్‌రెడ్డి అన్నారు. చండూరు మరియానికేతన్ పాఠశాల విద్యార్థులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జరిగిన రాష్ట్ర స్థాయి ఫుట్‌బాల్ చాంపియన్ షిప్ పోటీల్లో సింగిల్ ఈవెంట్‌లో గోల్డ్ మెడల్, డబుల్ ఈవెంట్‌లో రెండు సిల్వర్ మెడల్స్, మిక్స్‌డ్ ఈవెంట్‌లో గోల్డ్ మెడల్ సాధించారు. సోమవారం ఎంఈఓ చేతుల మీదుగా మెడల్స్‌ను విద్యార్థులకు అందజేశారు. అనంతరం విద్యార్థులను, పీఈటీ గణేశ్‌ను ఎంఈఓ అభినందించారు.

ఓటరు జాబితాపై సమావేశం

చండూరు : ఓటరు జాబితాలో ఎటువంటి సవరణలు ఉన్నా తెలియజేయాలని ఎంపీడీఓ యాదగిరి అఖిలపక్ష నాయకులకు సూచించారు. సోమవారం చండూరు ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన అఖిలపక్ష సమావేశంలో ఆయన మాట్లారు.

తిప్పర్తి : ఓటరు జాబితాపై తిప్పర్తి మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం వివిధ రాజకీయ పార్టీల నాయకులతో ఎంపీడీఓ సుధాకర్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ ఓటర్ జాబితాపై ఎలాంటి ఫిర్యాదులు రాలేదన్నారు. మార్కెట్ చైర్మన్ జూకూరి రమేష్, ముత్తినేని శ్యాంసుందర్, బీఆర్ఎస్ నాయకులు పల్‌రెడ్డి రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

మర్రిగూడ : ఓటరు జాబితాపై ఎంపీడీవో కార్యాలయంలో అన్ని రాజకీయ పార్టీల నాయకులతో ఎంపీడీఓ జి.చినమునయ్య సమావేశం నిర్వహించారు. ఎంపీఓ బి.రవికుమార్, సూపరింటెండెంట్ యాకుబ్, పలు పార్టీల నాయకులు పాల్గొన్నారు.

కనగల్: ఓటరు జాబితాపై అభ్యంతరాలుంటే తెలియజేయాలని ఎంపీడీఓ కే సుమలత కోరారు. రాజకీయ పార్టీల నాయకులతో ఎంపీడీఓ కార్యాలయంలో ఓటరు జాబితాపై నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఎంపీఓ ఎం.వీరబాబు, నర్సింగ్ కృష్ణయ్య గౌడ్, పి భిక్షం పాల్గొన్నారు.